పెన్ పవర్ ప్రకాశం

# పొదిలిలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ

**పొదిలి, పెన్ పవర్, జూన్ 7**

పొదిలిలో శనివారం నాడు ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్దకు ముస్లింలు చేరి సామూహిక ప్రార్ధనలు జరిపారు అనంతరం ముస్లిం మత పెద్ద ప్రపంచం లోని ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు జరిపారు అలాగే ప్రపంచంలో ఎటువంటి వివాదాలు లేకుండా, మతసామరస్యం తో ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని ఆయన తన ప్రార్థనలో కోరారు అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు



నేతృత్వంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# మేజర్ పంచాయతీలో జనం బేజార్

**పట్టణంలో రెండు రోజులుగా పారిశుధ్యకార్మికులు సమ్మె ఎక్కడి చెత్త అక్కడే చెల్లచెదరం**

**పట్టణంలో ప్రధాన రహదారి, వీదులన్ని చెత్తమయం, ఇదేమి పాలన అంటు ప్రజల చీత్కారం**

**13నెలల జీతాలకోసం కార్మికుల తిరుగుబాటు, చర్చలకు వచ్చిన అధికారులు, నాయకులు**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 7**

పేరుకు మేజర్ పంచాయతీ అందులో నియోజకవర్గ కేంద్రమే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి పారిశు ధ్యకార్మికులకు 13నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో, వారు జంగు సైరన్ ఊది సమ్మె బాటపట్టారు. శు క్రవారం నిరసన తెలుపుతూ సమ్మె చేయడంతో యర్రగొండపాలెం పట్టణం ప్రధాన రహదారి డంపింగ్ యార్డును తలపించింది,తెల్లవారు జామునుండి ఊరిలోని చెత్త చెదారాలను శుభ్రం చేసే కార్మికులు అర్ధకలితో అలమటిస్తూ 13నెలలుగా జీతాలు రాకపోవడంతో శుక్రవారం పారిశు ధ్య పనులకు సెలవు ప్రకటించారు. శుక్రవారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణమంతా రోడ్లపైన. వీదులలో ఎక్కడి చెత్త అక్కడే నిల్వ ఉండటంతో చూపరులకు యాక్ దూ అనిపించింది. యర్రగొండపాలెం ఏంటి ఇంతా చెండాలంగా వుంది అంటు ప్రతి ఒక్కరు విమర్శలు గుప్పించడం పరిపాటిగా మారింది. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి చూడలేదని పట్టణమంతా చెత్త చెదారంతో నిండిపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వంపై, అధికారులపై నిప్పులు చేరిగారు.

**నిధులు. పన్నులు ఏమైయ్యాయి**

మేజర్ పంచాయితికి వసూలు అయ్యే పన్నులు, వచ్చే నిధులు ఏమయ్యాయి. పంచాయితీ కార్మికులకు జీతాలు ఇవ్వలేకపోయారా అంటు పట్టణ ప్రజలు విమార్షిస్తున్నారు. గతంలోకూడా పంచాయతీ నిధులతో ఆర్ టీ సి బస్టాండ్ కు ఖర్చు పెట్టారని నియోజక వర్గ కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలు సున్నా అని అంటున్నారు. యర్రగొండపాలెం పట్టణం కంటే పల్లె ప్రాంతాలే అభివృద్ధి చెందాయని రెండు సార్లు మంత్రిగా చేసిన ఆదిమూలపు సురేష్ కూడా పట్టణ అభివృద్ధి పై శ్రద్ధ చూపలేదనేది ప్రధాన విమర్శ.

**పదివేలతో చర్చలు- చెత్త వెత్తిన కార్మికులు**

పారిశుధ్యకార్మికులు రెండు రోజులు సమ్మె చేపట్టాడంతో అధికారులు, నాయకులు చర్చలకు వచ్చారు. దింతో ముందుగా కార్మికులకు పదివేలు అడ్వాన్స్ గా ఇస్తామని, బడ్జెట్ వచ్చాక జీతాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు.

## నేత్రపర్వంగా శ్రీవారి

# శేష వాహన సేవ

- అద్భుతంగా రింద శరణ్య కూచిపూడి డాన్స్ అకాడమీ కళాకారుల నృత్య నర్తనం
- 8 న శ్రీవారి కళ్యాణం, శ్రీవారి తిరు వీధి ఉత్సవం, వాసవి బృందం చే కోలాట ప్రదర్శన



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 07**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో హోమాలు యాగశాల పూజలు చూర్ణోత్సవం ధ్వజావరోహణం పూర్ణాహుతితో పాటు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం,. చక్ర స్నానం శాస్త్రోక్తంగా జరిగాయి. సాయంత్రం శ్రీగిరి నిలయుని శేష వాహన సేవను ఆలయ అర్చకులు వేద పండితులు శోభాయమానంగా నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీవారిని భక్తులు శేష వాహనంపై దర్శించుకుని పులకితగాత్రులయ్యారు. ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు అలేఖ్య ప్రభ సారథ్యంలో రింద శరణ్య కూచిపూడి డాన్స్ అకాడమీ హైదరాబాద్ కళాకారులు తమ అద్భుత కూచిపూడి నృత్య నర్తనంతో నృత్యాభినయంతో నృత్య కౌశలంతో భక్తులను అలరించారు. ఆలూరు శ్రీనిధి పాహి పాహి గజానన అంటూ నృత్యాభినయంతో భక్తులను తన్మయులను చేసింది. అనన్య, సహస్ర, సిరిచందన, సంయుక్త, భవ్య , నిత్య, తదితరులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు ఆలూరు లక్ష్మీ కుమారి శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఆలూరు జై శంకర్ తదితరులు కూచిపూడి నృత్య కళాకారులను ఘనంగా సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**8 న శ్రీవారి కల్యాణోత్సవం:**

శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 9.30 లకు. శ్రీవారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్వాహకులు వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరువీధి ఉత్సవం వాసవి కోలాట బృందం చే కోలాట ప్రదర్శన జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# బర్లీ రైతుల్లో మనో ధైర్యాన్ని నింపిన ప్రభుత్వం

**పొగాకు కొనుగోలును**
**లాంఛనంగా ప్రారంభించిన ప్రభుత్వం**
**చివరాకు వరకు కొనుగోలు చేస్తామని**
**ప్రకటించిన ప్రభుత్వం**
**పర్చూరు ఏఎంసీ యార్డ్ లో**
**తొలి కొనుగోలు చేసిన మార్క్ ఫైడ్**
**శుభ ముహూర్తం కావడంతో కొనుగోలుకు శ్రీకారం**
**అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**
**ఎమ్మెల్యే ఏలూరికి జేజేలు పలుకుతున్న అన్నదాతలు**
**ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలించింది**
**మార్క్ ఫైడ్ డిఎం కరుణశ్రీ**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07**

నా పేరు దాసి కిరణ్ ,మాది పర్చూరు మండలం నాగులపాలెం నాకు ఎకరం పొలం ఉంది. దానికి తోడు మరో 2.10 ఎకరాలను కౌలుకు తీసుకున్నాను. మొత్తం 3.10 ఎకరాలలో పొగాకు సాగు చేశాను. ఏడాది తొలిసారి నల్లబర్లీ పొగాకు సాగు చేశాను. పొలం కౌలుకు తీసుకుని అప్పులు తెచ్చి పంట సాగు చేశాను. పంట దిగుబడి బాగా వచ్చింది. ప్రైవేటు కంపెనీలు కొనుగోలు చేయకపోగా అనుకున్న స్థాయిలో ధర లేకపోవడంతో ఐదు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఎట్టకేలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈరోజు క్వింటా 12 వేల చొప్పున 9 చెక్కులు 6.40 క్వింటాలను మర్కైఫెడ్ ద్వారా కొనుగోలు చేశారు. ప్రభుత్వం నిర్ణయంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. నాకు చాలా ఆనందంగా ఉంది.

నల్లబర్లీ పొగాకు రైతుల్లో ప్రభుత్వం ధైర్యాన్ని నింపింది. శనివారం పర్చూర్ మార్కెట్ యార్డులో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా తొలి కొనుగోలుకు



శ్రీకారం చుట్టింది. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని ఎట్టకేలకు నల్లబర్లీ కొనుగోలుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ఈనెల 14 15 తేదీల నుంచి మార్క్ పెడ్ ద్వారా అన్నిచోట్ల ఒకేరోజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ శుభ ముహూర్తం లేకపోవడంతో శనివారం శుభముహూర్తాన కొనుగోలుకు శ్రీకారం చుట్టింది.

ఎక్కడికక్కడే కొనుగోలు కేంద్రాలు....

ప్రైవేటు కంపెనీలు కొనుగోలుకు ముందుకు రాక, సరైన ధర లేక రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతుల ఇబ్బందులను పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి







చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు పొగాకు రైతుల కష్టాలను విన్నవించారు. క్షేత్ర స్థాయిలో రైతులు ఇబ్బందులను రాష్ట్ర అధికారులు స్వయంగా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని పలు కంపెనీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు ఎక్కడా పురోగతి లేకపోవడంతో మరలా ప్రభుత్వానికి సమస్య తీవ్రత, రైతుల పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేసేందుకు క్యాబినెట్లో కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా పొగాకు తొలి కేంద్రాన్ని పర్చూరు మార్కెట్ యార్డులో మార్క్ ఫైడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తొలిరోజు నాగులపాలెం గ్రామానికి చెందిన దాసి కిరణ్ అనే రైతు కు చెందిన 6.40 క్వింటాలను కొనుగోలు చేశారు. వచ్చే వారంలో పూర్తిస్థాయిలో అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి రైతు చివరాకు వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఎక్కడికి అక్కడే కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు.

అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ ముమ్మర ఏర్పాట్లు

నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది అయితే ఎక్కడైతే పొగాకు ఉందో అక్కడికక్కడే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా పొగాకు కంపెనీలో పనిచేసిన నిపుణులు, కొనుగోలు సామాగ్రి, కొనుగోలు చేసిన పొగాకును నిల్వ ఉంచేందుకు గోడౌన్లు, ఇతర సిబ్బంది తదితర ఏర్పాట్లలో ప్రభుత్వం నిమగ్నమై ఉంది. రానున్న రోజుల్లో సరైన ముహూర్తాలు లేక పోవడంతో ముందస్తుగా తొలి రోజు పర్చూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది.

ఎమ్మెల్యే ఏలూరికి జేజేలు...

అన్నదాతల ఆప్తుడు, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు పర్చూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులు జేజేలు పలుకుతున్నారు. దేశ చరిత్రలో ఎక్కడే లేని విధంగా ప్రభుత్వమే మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లను ఒప్పించి రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుమార్లు గత రెండు నెలలుగా నిరంతరం ప్రభుత్వం యంత్రాంగాన్ని ప్రభుత్వాన్ని మానిటరింగ్ చేస్తూ రైతులకు మేలు చేసిన రైతు బాంధవుడిగా కొలుస్తున్నారు. వేలాదిమంది రైతు కుటుంబాలలో ఆనందపు వెలుగులు నింపిన రైతు పక్షపాతి ఎమ్మెల్యే ఏలూరి అని కొనియాడుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన బక్రీద్ పర్వదిన వేడుకలు

## ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజులలో పాల్గొన్న ముస్లిం పెద్దలు పిల్లలు









**కొమరోలు పెన్ పవర్ జూన్ 7**

కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో శనివారం బక్రీద్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరిగాయి. త్యాగనిరతికి పేరుగాంచిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు జరుపుకున్నారు .శనివారం ఉదయం 8 గంటలకు ముస్లిం పెద్దలు పిల్లలు ఆయా గ్రామాలలోని మసీదుల వద్దకు చేరి అక్కడి నుంచి ర్యాలీగా తక్బీర్ జపిస్తూ గ్రామాల వెలుపల గల ఈద్గాల వద్దకు చేరుకున్నారు. అక్కడ మత పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజులు జరిగాయి కొమరోలు కు దక్షిణా వైపున గల వెంకటేశ్వర స్వామి ఆలయానికి సమీపంలో గల ఈద్గా వద్దకు చేరుకున్న ముస్లింలు అక్కడ సామూహిక నమాజు లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా నమాజులలో పాల్గొన్న వందలాదిమంది ముస్లిం పెద్దలు, పిల్లలకు తాగునీటి సౌకర్యం ,వజూ చేసేందుకు నీటి సౌకర్యం కల్పించారు . ఎండ తీవ్రత అధికంగా ఉన్నందువల్ల షామియానాలను ఏర్పాటు చేశారు .రెండు రకాతుల ఈదుల్ అజా వాజిబ్ నమాజు అనంతరం కొమరోలు లోని జామియా మసీదు పేస్ ఇమామ్ షఫీ ఉల్లా బక్రీదు పండుగ ప్రాముఖ్యతను అల్లా ఆదేశాల మేరకు హజ్రత్ ఇబ్రహీం తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వటానికి సిద్ధపడటం, ఆయన త్యాగానికి సంతృప్తి చెందిన అల్లా ఇస్మాయిల్ స్థానంలో గొర్రె పిల్లను ఏర్పాటు చేయటం తదితర ఘట్టాలను , మహమ్మద్ ప్రవక్త బోధనలను విపులంగా వివరించారు. దువా అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు .అనంతరం దానధర్మాలు చేస్తూ ఇళ్లకు చేరుకున్నారు. మహిళలు, బాలికలు ఇళ్ల వద్దనే జట్లుగా ఏర్పడి నమాజులు చేసుకున్నారు. మండలంలోని అల్లినగరం , రెడ్డిచర్ల, పోసుపల్లి ,ఎడమ కళ్ళు, ముక్తాపురం ,రాజుపాలెం, దద్దవాడ, నల్లగుంట్ల,,హనుమంతురాయినపల్లి తదితర గ్రామాలలో ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పవిత్ర బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 7**

ముస్లిం సోదరుల పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణం, కొంగలవీడు రోడ్డులోని ఈద్గా మైదానంలో జరిగిన పవిత్ర ప్రార్థన కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వారితో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ త్యాగ బుద్ధిని,;నిజమైన భక్తిప్రపత్తులు కలిగి;ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని, నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు అని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ముస్లిం మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటామని తమకు ఏ సమస్య వచ్చినా తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిల్లా రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, వేములపాటి చంటి, పట్టణ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8న కొత్తపట్నం బీచ్ వద్ద యోగాంధ్ర - జిల్లా కలెక్టర్



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07**

యోగాంధ్ర- 2025 మాసోత్సవాల్లో భాగంగా ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, అందులో భాగంగా జూన్ 8వ తేదీన కొత్తపట్నం మండలంలోని కొత్తపట్నం బీచ్ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ యోగ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని, యోగ కార్యక్రమానికి హాజరుగు వారు తమతో పాటు యోగ మ్యాట్ ను తీసుకురావలసిందిగా తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07**

ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంప్రూవ్ మెంట్ పరీక్షా ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం కొనసాగించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు పి.లక్ష్మీనారాయణ , బట్టు తేజ మరియు బత్తుల ధరణి 470 మార్కులకు 466 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జూనియర్ బైపిసి నందు జి.ఉజ్వల హర్షిణి 440 మార్కులు లకు గాను 433 మార్కులతో ప్రథమ స్థానం పొందినది. ఎంఈసి విభాగం నందు ఎస్. మహేష్ 500 మార్కులకు 467 మార్కులు, సీఈసీ విభాగం నందు కె.వి పావని గ్రీష్మ 500 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. జూనియర్ ఇంటర్ నందు 465 పైగా మార్కులను 26 మంది, 460 పైగా మార్కులను 64 మంది మరియు 400 పైగా మార్కులను 329 మంది విద్యార్థులు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాలల డీన్ దాది ఆంజనేయులు, అకడమిక్ డీన్ కరణం నారాయణ,ప్రిన్సిపాల్స్ దివి రమేష్, ఎం. ఏడుకొండలు,ఎ ఒ నంబూరి శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# ఈద్గా నిర్మాణానికి 80,000 విరాళంగా అందజేసిన ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ కలగొట్ల నాయబ్ రసూల్

### కందుకూరు లోని ఎస్బిఐ బ్రాంచ్ లో అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న పోసుపల్లె గ్రామానికి చెందిన నాయబ్ రసూల్

### నాయబ్ రసూల్ దాతృత్వానికి పలువురు అభినందనలు



**కొమరోలు పెన్ పవర్ జూన్ 7**

తన స్వగ్రామమైన కొమరోలు మండలం పోసుపల్లె గ్రామంలో నిర్మిస్తున్న ఈద్గా కొరకు 80,000 రూపాయలను విరాళంగా అందజేసి తన జన్మస్థలంపై ఉన్న మమకారాన్ని, తన ధాతృత్వాన్ని చాటుకున్న కందుకూరు ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ కలగొట్ల నాయబ్ రసూల్ ను పలువురు అభినందిస్తున్నారు. కొమరోలు మండలం పోసుపల్లి గ్రామంలో ఈద్గా నిర్మించదలచిన ఆ గ్రామస్తులు విరాళాలు సేకరించారు. ఆ మేరకు రెండు లక్షల 90 వేల రూపాయలు విరాళాల రూపంలో అందాయి. ఆ మేరకు ఈద్గా నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే ఈద్గా నిర్మాణం పూర్తి అయ్యేటప్పటికి మూడు లక్షల 86 వేల రూపాయలు ఖర్చు అయింది. విరాళాల రూపంలో అందిన డబ్బు పోగా మిగిలిన డబ్బును ఈద్గా నిర్మాణ కమిటీ సభ్యులు అప్పులు చేశారు. దీనితో గ్రామంలో మరోసారి విరాళాలు సేకరించాలని నిర్ణయించారు ఆ మేరకు శనివారం ఆ గ్రామ ఈద్గా వద్ద జరిగిన బక్రీదు నమాజు సందర్భంగా ఈద్గా కమిటీ సభ్యులు ప్రకటించారు. అయితే అప్పటికే ఆ గ్రామస్తులు ఉదారంగా విరాళాలు అందజేశారని , మరో మారు ప్రతి ఇంటికి 500 రూపాయలు చొప్పున చెల్లించటం ప్రజలకు భారం అవుతుందని భావించిన బక్రీద్ నమాజులో పాల్గొన్న అదే గ్రామానికి చెందిన కలగొట్ల పుల్లయ్య కుమారుడు కలగొట్ల నాయబ్ రసూల్ గ్రామస్తులతో మరోమారు చందాలు వసూలు చేయవద్దని, ఈద్గా కొరకు అవసరమైన 80వేల రూపాయలను తన వ్యక్తిగతంగా అందజేస్తానని ప్రకటించి, ఈద్గా కమిటీ సభ్యులకు 80 వేల రూపాయలు అందజేశారు. కలగట్ల నాయబ్ రసూల్ కందుకూరు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఈద్గా నిర్మాణం అభివృద్ధి కోసం 80 వేల రూపాయలు విరాళంగా అందజేసిన కలగొట్ల నాయబ్ రసూల్ ను మసీదు ,ఈద్గా అభివృద్ధి కమిటీ సభ్యులు, పోసుపల్లె గ్రామస్తులతో పాటు, పలు గ్రామాల ప్రజలు కొమరోలు లోని ఎస్ వి బి ఎస్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగొట్ల పెద్ద గురువయ్య, కొమరోలు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కొల్లగొట్ల చిన్న గురువయ్య తదితరులు అభినందించారు.

## పల్లా సింహాచలం మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**రిపోర్టర్ మార్టూరు,పెన్ పవర్ జూన్ 07**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి సింహాచలం మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. విశాఖలో టీడీపీ బలోపేతంలో సింహాచలం పాత్ర అనిర్వచనీయ మన్నారు. సింహాచలం మరణం తెలుగుదేశం పార్టీకి,ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. పల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింహాచలం ఆత్మకి శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు.

# బక్రీదు ప్రార్థనల సందర్భంగా ఈద్గా వద్ద ఆకర్షణగా నిలిచిన బాల గాంధీ

### బాల గాంధీని అభినందిస్తూ దానధర్మాలు చేసిన ముస్లిం భక్తులు

**కొమరోలు పెన్ పవర్ జూన్ 7**

బక్రీదు పర్వదిన సందర్భంగా కొమరోలు లోని ఈద్గా వద్ద ఒక 10 ఏళ్ల బాలుడు గాంధీ వేషధారణతో నిలబడి పలువురిని ఆకర్షించాడు. శనివారం ముస్లింలు బక్రీదు పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .ఆ సందర్భంగా కొమరోలు లోని వందలాది మంది ముస్లింలు ఈద్గా వద్దకు చేరి ప్రత్యేక నమాజు లో పాల్గొన్నారు. నమాజు, ఆధ్యాత్మిక ఉపన్యాసం, దువా అనంతరం ముస్లింలు పరస్పరం ఈద్ ముబారక్ తెలియజేసుకుంటూ ఇళ్లకు బయలుదేరారు .అయితే ఈద్గాకు సమీపంలో భక్తులు ఇళ్లకు వెళ్లే దారిలో అనేకమంది యాచకులు దానధర్మాలు ఆశిస్తూ కూర్చున్నారు. వారికి భక్తులు దానధర్మాలు చేస్తూ తిరుగు ముఖం పట్టారు. అయితే ఈద్గా నుంచి వచ్చే దారిలో ఆర్ అండ్ బి రోడ్డు సమీపంలో ఒక పదేళ్ల వయస్సు గల బాలుడు గాంధీ వేషధారణలో నిలబడి పలువుని ఆకర్షించాడు. శరీరం అంతా సిల్వర్ పెయింట్ వేసుకొని చేతిలో కర్ర పట్టుకుని మహాత్మా గాంధీని తలపించే విధంగా విగ్రహం వలె కదలక మెదలక నిలబడ్డాడు. అతన్ని చూసిన ముస్లిం భక్తులు ఆకర్షితులై అతని వద్ద గల టిఫిన్ బాక్స్ లో ఉదారంగా డబ్బు వేసి ఆ బాల గాంధీ వేషధారణలో ఉన్న అంకయ్యను అభినందించారు. గిద్దలూరు కు చెందిన అంకయ్య అనే పదేళ్ల బాలుడు తన తల్లిదండ్రులతో కలిసి శనివారం కొమరోలు లోని ఈద్గా వద్దకు వచ్చి గాంధీ వేషధారణలో నిలబడి అందర్నీ ఆకర్షించాడు.



# ఈనెల 11న పొదిలిలో జగన్ పర్యటన

### దర్శి ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి వెల్లడి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 7**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11వ తేదీ బుధవారం నాడు పొదిలిలో పర్యటించనున్నట్లు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చెప్పారు శనివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ గతంలో పొదిలిలో జగన్ పర్యటన ఖరారు అయినప్పటికీ, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో జగన్మోహన్ రెడ్డి పర్యటన రద్దు కావడం జరిగిందన్నారు 11వ తేదీ బుధవారం నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదిలిలోని పొగాకు బోర్డును సందర్శించడంతోపాటు పొగాకు రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు జగన్ పర్యటన కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని శివ ప్రసాద్ రెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మికేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

## కమణీయం చెన్న కేశవుడి కళ్యాణం









**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 7**

రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహింస్తున్నారు ఇందులోభాగంగా శనివారంనాడు శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవుడి కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. 24 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్న ఈ బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారు కల్యాణం శాస్రోక్తంగా కమణీయంగా అర్చక స్వాములు నిర్వహించారు. మొదట అలంకరించిన వేదిక పైకి ఇరువురు దేవేరులతో చెన్నకేశవుడి ని వేంచేపచేశారు అనంతరం వేదపండితులు వేదమంత్రోచ్చారణలు సన్నాయి మేళతాళాలు, భాజభజంత్రీల మధ్య కళ్యాణ తంతును కమణీయంగా జరిపించారు. జీలకరాబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోనగా, ఆలయ అర్చకులు, స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించి స్వామి వారి శేషవస్త్రం బహుకరించారు. ఈ సందర్బంగా కోలాటం ఏర్పాటు చేశారు. పల్లెపదులతో వేశింకోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఈ కళ్యాణవేడుకల్లో స్థానిక నాయకులు భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి లక్ష్మినారాయణ, గోపాల్, పాండు రంగయ్య, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## వాసవి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 7**

కనిగిరి పట్టణంలోని వాసవి వృద్ధాశ్రమం నందు చంద్రశేఖరపురం మండలం బొంతవారిపల్లి గ్రామమునకు చెందిన దుగ్గ జయమ్మ వర్ధంతి సందర్భంగా దుగ్గ రాజశేఖర్ రెడ్డి ధర్మపత్ని దుగ్గ సరళ కుమారుడు కోడలు అక్కడ ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ జయమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు సేవ చేయడమే లక్ష్యంగా ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం దేవుడిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దుగ్గ జయమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వీరి కుటుంబ సభ్యులు సిరి సంపదలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించారు.

## మాలకొండ ఆదాయం రూ 14,98,455

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 7**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 14,98,455 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా 5,410 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారి వద్ద నుంచి రూ 5,4,1000 ఆదాయం వచ్చింది. లడ్డూ ప్రసాదం ద్వారా 2,46,580 మరియు అన్నదాన విరాళాల ద్వారా 5,21,595 , ఇతర విరాళాలు 21,600 వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సాయిబాబా కళాశాలకు రాష్ట్ర ర్యాంక్







**కందుకూరు పెన్ పవర్, జూన్ 7**

ఇంటర్మీడియట్ చరిత్ర లోనే స్థాపించిన మొదటి సంవత్సరంలో స్టేట్ సెకండ్,టౌన్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యా సంస్థ సాయిబాబా ఐఐటి జెఇఇ- మెడికల్ అకాడమి అని చైర్మన్ గొర్రెపాటి రామారావు హర్షం వ్యక్తం చేశారు.అత్యధిక ఉత్తీర్ణత సాధించిన మా కళాశాల ఆణి ముత్యాలు జబ్బరపు లక్ష్మీ 470 మార్కులు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రంలోనే రెండో ర్యాంకు జిల్లా టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. బెజవాడ మహా దేవ నాయుడు 465, షేక్ ఆజామ్ 465, యమ్.యన్. సూర్య464, కె.వెంకటేష్ 464, కె. హారిక 464, యన్ . వైష్ణవి 464, ఉత్తీర్ణత సాధించి రికార్డ్ సృష్టించారని అన్నారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ గొర్రెపాటి రామారావు కరస్పాండెంట్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలను ఉన్నత స్థాయిలో ఉంచేలా విద్యార్థుల కృషి చేయాలని అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయాన్ని సహకరించిన కళాశాల అధ్యాపకులకు తల్లిదండ్రులకు యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## సారా రహిత గ్రామమే లక్ష్యం






**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 7**

సారా నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్త చేపట్టింది. ఆరోగ్యాన్ని హానికరం చేసే నాటుసారా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపడమే కాకుండా నవోదయం 2.0 పేరుతో నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చేందుకు సంకల్పించారు.గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో నాటు సారా తయారీ, విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించి, నవోదయం 2.0 అమలుతో సాటుసారా రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అవగాహన సదస్సులు చేపట్టారు.నవోదయం 2.0 లో భాగంగా ఏసీ ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆద్వర్యం లో మార్కాపురం ఎఈఎస్ ఒంగోలు,కంభం సీఐ, గిద్దలూరు సీఐ, కనిగిరి సీఐ, మార్కాపురం సీఐ, యర్రగొండపాలెం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాసులు,ఏసీ ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు ఎస్ఐ సిబ్బందితో కలిసి నాటుసారాయి వలన కలిగే అనార్థాల గురించి పుల్లాచెరువు మండలం లోని పెద్ద పి ఆర్ సీ తాండ, చిన్న పీఆర్ సీ తాండ, నరజాముల తాండ, మరియు మురికిమల్ల తాండ గ్రామాల నందు అవగాహన సదస్సులో నాటుసారాయి సేవించడం వల్ల కలిగే అనార్థాలు, దానిని తయారుచేసిన లేదా అమ్మిన తీసుకునే చట్టపరమైన చర్యల గురించి గ్రామ ప్రజలకి తెలియజేయడమైనది. అదేవిధంగా గ్రామములో ఎవరైనా నాటుసారాయి అమ్మిన లేదా తయారుచేసిన, సమాచారం అందించలవలెనని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలియజేశారు. ప్రతి గ్రామాన్ని నాటుసారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుటకు గ్రామస్తుల సహకారం చేయలనీ గ్రామ ప్రజలను కొరారు. ప్రకాశం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మోహిద్దీన్ వారి ఆద్వర్యం లో పెద్ద పీఆర్ సీ తాండలో ఒక నాటు సారాయి కేసు నమోదు చేసీ రెండు లీటర్ల నాటు సారాయిని స్వాదీన పరుచుకొని 100 లీటర్ల నాటు సారాయి తయారికి సిద్ధముగా ఉన్న బెల్లపు ఊటను ద్వాసం చేశారు. ఎపి 39 ఎమ్ జెడ్ 7862 కూడా టూ వీలర్ ను సీజ్ చేసి ముద్దాయి హనుమంత రావు నాయక్ పరారీ లో ఉన్నాడని తెలిపారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

### సంబరాలు జరుపుకున్న వివేకానంద కళాశాల యాజమాన్యం



**పొదిలి, పెన్ పవర్, జూన్ 7**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి పొదిలి వివేకానంద కళాశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర ప్రధమ ర్యాంకు సాధించింది ఆ కళాశాలకు చెందిన విద్యార్థిని మహమ్మద్ తహేర ఫాతిమా బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకులో నిలిచింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం స్థానిక వివేకానంద కళాశాల ప్రాంగణంలో యాజమాన్యం కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ భవనం శ్రీనివాసరెడ్డి, మేడా కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు రాష్ట్రస్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచి తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమని కళాశాల డైరెక్టర్లు వై వెంకటేశ్వరరావు, కె.వి రమణారెడ్డి చెప్పారు అలాగే ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన షేక్ రబ్బాని ముస్కాన్ ప్రతిభ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, రమణారెడ్డి తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన వీరి శెట్టి కళాశాల విద్యార్థులు



**పొదిలి, పెన్ పవర్, జూన్ 7**

ఇంటర్మీడియట్ బెటర్మెంట్ మరియు సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో స్థానిక వీరిశెట్టి కళాశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 465 మార్కులతో కళాశాల విద్యార్థి షేక్ అభీద్ అహమ్మద్ భాష, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 435 మార్కులతో కళాశాలకు చెందిన విద్యార్థిని నలమారి మని శ్రీ రాష్ట్రములో రెండవ ర్యాంకు సాధించింది అదేవిధంగా సి ఈ సి విభాగంలో 500 మార్కులకు గాను 461 మార్కు లు సాధించి తోట మౌనిక, ఎంపీసీ విభాగమునందు 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించిన కోడూరి లక్ష్మీ శైలజ స్టేట్ లో నాలుగో ర్యాంకు సాధించడం జరిగింది అలాగే బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 43 మార్కులను కళాశాల విద్యార్థి శివ సాయి పవన్ తేజ రాష్ట్రంలో నాలుగో ర్యాంకు సాధించారు ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, డైరెక్టర్ వేల్పుల కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపాల్ సాతర్ల నరసింహారావు తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు సంబరాలు జరుపుకున్నారు.

## ఆక్స్ ఫర్డ్ విద్యార్థులను అభినందించిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 7:**

పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి కందుకూరు ఆక్స్ఫర్డ్ విద్యార్థులైన రక్షణ, వేదశ్రీ,,భావన, నవదీప్ కుమార్, విష్ణు ప్రసాద్ లు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గం లో పర్యటిస్తూ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి,ఆయన తో పాటు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లను కళాశాల యాజమాన్యం, విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే విద్యార్థినీ,విద్యార్థులను, యాజమాన్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీనివాసరావు, నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్త పట్టణం తీరంలో యోగాసనాలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07**

పర్యాటక ప్రాంతాలలో యోగాసనాల సాధన ద్వారా యోగాభ్యాసంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించబోతున్నట్లు ఒంగోలు ఆర్డిఓ కె.లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు కొత్తపట్నం బీచ్ ప్రాంతంలో ప్రజలు యోగాసనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు శనివారం ఆమె స్థానిక అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బీచ్ వద్ద అనువైన మూడు స్థలాలను పరిశీలించగా, వీటిలో యోగాసనాలకు ఏ స్థలం బాగుంటుందో దాన్ని గుర్తించి వెంటనే పరిశుభ్రం చేయించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం దీనిపై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మధు సూదన్ రావు, కొత్తపట్నం ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈవో ఆర్ డి వేణుగోపాల మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 7**

శ్రీశైలం రహదారిపై గల ఈద్గా వద్ద శనివారం ముస్లిం సోదరులు పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోల్లాసంగా జరుపుకున్నారు. తెల్లవారుఝామునే వందలాది మంది ముస్లిం మత విశ్వాసులు ప్రత్యేక నమాజ్ కోసం ఈద్గా వద్దకు తరలివచ్చారు. ఒక్కసారిగా ఆ పరిసర ప్రాంతమంతా ప్రార్థనలతో ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రబోధిస్తూ బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక అని, అల్లాహ్ పట్ల నిబద్ధతను, మానవతా విలువలను పెంపొందించేదిగా ఈ పండుగ ఉద్దేశమని వివరించారు. పేదలకు సహాయం చేయడం, సహనంగా మానవతా బాటలో నడవడమే ఈ పర్వదినం అసలైన సందేశమని చెప్పుకొచ్చారు. పండుగ శోభను సంతరించుకుంది. ముస్లిం కుటుంబాల్లో ఉదయం నుంచే బక్రీద్ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఇంటింటా ప్రత్యేక వంటకాలు, సందడి కనిపించింది. గ్రామం నలుమూలల నుంచి వచ్చిన ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ – "అల్లాహ్ ఆశీస్సులతో మన సమాజంలో శాంతి, ఐక్యత, మానవత్వం మరింత బలపడాలని ప్రార్థిస్తున్నాం. దేశంలో హిందూ ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి జీవించాలి. అందుకే బక్రీద్ పండుగ సార్వత్రికతను చాటుతోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 7**

మండల కేంద్రమైన సియస్ పురం లోను గ్రామీణ ప్రాంతాలైన కోవిలంపాడు, ఆనికాలపల్లి నల్లమడుగుల, ఉప్పలపాడు, అరివేమల, డీజీపేట, కొత్తపల్లి, తదితర గ్రామాలోని ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ముస్లిం సోదరులు ఈద్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఉదయం నుంచే ఈద్గా దగ్గర క్యూ కట్టారు ఈ సందర్భంగా తమ తమ గ్రామాల్లోని ఈద్గాల వద్ద కు పిల్లలు పెద్దలు చేరుకొని మత గురువుల ఉపన్యాసాలను ఆలకించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుని ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు అనంతరం పేదలకు దానధర్మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు యువకులు పాల్గొన్నారు.



### ఆగస్టు 20 నుండి 25 వరకు

# ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

**- సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ ల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) పిలుపు**

**- రాష్ట్ర మహాసభ ల ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 07**

ప్రజా సమస్యలే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు ఎల్లవేళలు అండగా నిలిచే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ ల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు( అన్న) పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్న నల్లూరి మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ ఒంగోలులో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహించటం ఆనందించ తగ్గ విషయం అన్నారు. దేశ అభివృద్ధిలో సిపిఐ పోరాటాల ద్వారా కీలక పాత్ర పోషించిందన్నారు. స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిందన్నారు. అనేక కార్మిక చట్టాలను సాధించడంతోపాటుగా, రైతాంగ ఉద్యమాల ద్వారా పంటలకు గిట్టుబాటు ధరలు సాధించిన పార్టీ అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎనలేని పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఆహ్వాన సంఘం ముఖ్య సలహాదారులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆగస్టు 20 నుండి 25వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలలో వెయ్యికి మంది కి పైగా ప్రతినిధులు, వాలంటీర్లు, ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఆగస్టు 23వ తేదీన జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలకు రాష్ట్ర నలుమూలల నుండి కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, ఉద్యోగ వర్గాలకు చెందిన ప్రజలే కాకుండా వామపక్ష పార్టీల అభిమానులు, ప్రజలు వేలాది మంది పాల్గొంటారని పేర్కొన్నారు. కామ్రేడ్ గుజ్జుల ఎల్లమందరెడ్డి, నల్లూరి అంజయ్య, కాకుమాని వెంకటేశ్వర్లు, పూలసుబ్బయ్య వంటి అనేకమంది పోరాట యోధులు జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, జిల్లా అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించారన్నారు. ఈ మహాసభల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపారం, ఉద్యోగ వర్గాలు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల కళాకారులతో పాటు, సినీ రంగ ప్రముఖులు, జిల్లా నలుమూలల నుండి వచ్చే కళాకారులు దాదాపు వెయ్యి మంది కళ్లాకారులు,వంద డప్పులు, వంద గొంతులు ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే 23వ తేదీన రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి, ప్రకాశం జిల్లా నలుమూలల నుండి వేలాదిగా ప్రదర్శన, బహిరంగ సభలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ వెంకట్రావు, కోశాధికారి కె. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు కె వీరారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, గద్దల రవి, నూనె జగన్మోహనరావు, ఆదినారాయణ, బోడపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సత్యానికి ప్రతిరూపం సైన్స్

**శాస్త్ర ప్రచార ఉద్యమం లో జనవిజ్ఞాన వేదిక ప్రస్థానం 37 సంవత్సరాలు.**

**శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో భాగస్వాములుగా చేరండి అనే పోస్టర్ ఆవిష్కరణ.**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 7**

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ ఆది కాలము నుండి ఆధునిక కాలం వరకు, వానరం నుండి నరుని వరకు, రాతి యుగము నుండి రాకెట్ యుగం వరకు, పూరి గుడిసె వాసి నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు జరుగుతున్న పరిణామములో శాస్త్రము, శాస్త్రీయత, శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచన ఉంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నారు. అందుకోసమే విద్యార్థులు శాస్త్రీయతకు హాయ్ చెప్పాలని, సూడో సైన్స్ కు నో చెప్పాలని, సైన్స్ సై చెప్పాలని, శాస్త్రీయ ప్రచార ఉద్యమానికి జై కొట్టాలని, దేశం కోసం సైన్స్ అని నినదించాలని స్వరూపరెడ్డి పిలుపునిచ్చారు. విశ్వంగురించిశోధించి తెలుసుకుంటున్నాం. మనిషి ఆయు ర్దాయం పెరగడానికి కారణమైన జన్యును గుర్తించగలిగాం. ఉపగ్రహా లను విజయవంతంగా అంతరిక్షం లోకి పంపుతున్నాం కానీ ఇంకా సమాజంలో అశాస్త్రయ భావజాలం రాజ్యమేలుతూనే ఉందని. దీనికి కారణం సైన్స్ పాఠ్య గ్రంథాలలో పాఠ్యాంశంగా ఉంటున్నది తప్ప జీవన విధానంగా మారలేదని. శాస్త్రీయ ఫలితాలు సామాన్య ప్రజలకు చేరాలనే ఆలోచనతో అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమము, కూల్ డ్రింక్స్ వ్యతిరేక ప్రచారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, పిల్లల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ సంబరాల నిర్వహణ, చెకుముకి పత్రిక నిర్వహణ సమ్మర్, క్యాంపులు, సైన్స్ జాతాలు, మ్యాజిక్ ప్రదర్శనలు, ఉపాధ్యాయులకు శిక్షణ మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నార. సమాజంలో తర్కించే తత్వాన్ని, పరిశీలించే గుణాన్ని , ఆలోచించే శక్తిని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన శాస్త్ర చికిత్స ఎంత ముఖ్యమో, అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రభావం అంతే ముఖ్యమని స్ప్రింగ్ బోర్డ్అకాడమి అధ్యక్షులు డాక్టర్ జె వి నారాయణ పేర్కొన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయన్నారు . జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎ.విశ్వరూపం మాట్లాడుతూ సైన్స్ అంటే రసాయనాలు, పరిశోధనలే కాదని. సువిశాల సమాజం కూడా. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారం అన్నారు. గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానము అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయని, సైన్స్ తగ్గిపోయే కొద్ది చాందస భావాలు ప్రబులుతాయని,హేతువాదము కనుమరుగు అవుతుందని, మానవత్వము మట్టి పాలవుతుందన్నారు. స్ప్రింగ్ బోర్డ్అకాడమి డైరెక్టర్ పి.ముని చైతన్య మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు, స్ప్రింగ్ బోర్డ్అకాడమి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనముగా బక్రీద్ పండుగ వేడుకలు


**కురుబాని పంచిపెట్టిన షేక్ బడే నాయబ్ రసూల్**

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 7**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో మండలంలోని కోవిలంపాడు ఈద్గాను సందర్శించి ఘనముగా నిర్వహించారు కోవిలంపాడు గ్రామంలో ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి ఈద్గాకు తెల్లవారుజాము నుంచే క్యూ కట్టారు ఈద్గా ముస్లిం సోదరులతో కిక్కిరిసిపోయింది ఈద్గా వద్దకు పిల్లలు , పెద్దలు చేరుకొని మత గురువుల ఉపన్యాసాలను ఆలకించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ బక్రీద్ పండుగకు ఇస్లామిక్ పవిత్ర గ్రంథాలలో విశేష ప్రాధాన్యత ఉన్నదని ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి సమానత్వానికి బక్రీదు పండుగ వేడుకలను రంజాన్ ముగిసిన 70 రోజుల తర్వాత ఇస్లాం క్యాలెండర్ ప్రకారం చాంద్రమానం ఆధారంగా బక్రీదు పండుగను నిర్ణయిస్తారని, సమాజంలో ఐక్యతకు సహనానికి బక్రీద్ ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు తదుపరి పేదలకు దాన ధర్మాలు నిర్వహించారు. అనంతరం కోవిలంపాడు పంచాయితీ ప్రముఖులు, మండల టిడిపి మైనార్టీ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) ముస్లిం కుటుంబ సభ్యులకు కురుబాని పంచిపెట్టారు ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు బడే నాయబ్ రసూల్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ బడే నాయిబ్ రసూల్, షేక్ రజ్జాబ్ బాషా, ఆర్ కె వలి, రుసుం అహ్మద్,రుసుం కాసిం పీరా, షేక్ ఖాజావలి, ఖలీల్, షేక్ నాయబ్ రసూల్, రుసుం మున్నా,రుసుం షకీర్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో శ్రీ గాయత్రి విజయభేరి




**కందుకూరు పెన్ పవర్, జూన్ 7**

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు అనేకమంది రాష్ట్ర ర్యాంకులు సాధించారని కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. 465 మార్కులు ఇద్దరు విద్యార్థులు, 464 మార్కులు 8 మంది విద్యార్థులు, 463 మార్కులు ముగ్గురు విద్యార్థులు, 461 మార్కులు ఇద్దరు విద్యార్థులు, 460 మార్కులు ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. 400 మార్కులపైగా 168 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ భరద్వాజ్, ప్రిన్సిపాల్ ఉష చంద్రిక, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గీతా శ్రీనివాసరావు, డిన్స్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## మతసామరస్యాన్ని చాటి చూపిన వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వహకులు

**బక్రీద్ పర్వదిన నామాజులలో పాల్గొన్న ముస్లింలకు సేమియా పాయసం పంపిణీ చేసిన వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 7**

కొమరోలు లోని వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు శనివారం మతసామరస్యాన్ని చాటి చూపారు. శనివారం ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఆ సందర్భంగా కొమరోలు లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి సమీపంలో గల ఈద్గా వద్ద కొమరోలు పట్టణంలోని వందలాదిమంది ముస్లింలు ప్రత్యేక నమాజులలో పాల్గొన్నారు. శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి .ఆ సందర్భంగా భక్తుల సంఖ్యలో పాల్గొన్నారు. వారికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు .అయితే ఆలయం సమీపంలో ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలకు వస్తారని తెలుసుకున్న వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహకులు ముస్లిం భక్తుల కొరకు బెల్లం ,శనగపప్పు , సగ్గుబియ్యం, సేమ్యాలతో పాయసాన్ని తయారు చేయించారు. ముస్లిం మత పెద్దలు అనుమతితో ఈద్గా వద్ద ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేసి పాయసాన్ని కప్పులలో వేసి టేబుల్ పై ఏర్పాటు చేశారు .నమాజ్ ,దువా అనంతరం ముస్లింలు తిరిగి వెళ్ళే సమయంలో సేమియా పాయసంతోని నింపిన కప్పులను ముస్లింలకు పంపిణీ చేశారు. దీనితో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులను అభినందించారు. మత పెద్దలు కూడా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ మత సామరస్యాన్ని చాటిచెప్పిన వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 07**

బక్రీద్ పండుగను పురస్కరించుకుని, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రిలోని విభాగంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక దాత షేక్ రఫీ పసుమర్రు సహకరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ, వ్యాధిగ్రస్తులు మనోధైర్యాన్ని కలిగి ఉండటం మరియు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఎక్కువ కాలం జీవించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ నుండి ఎం. వాసుదేవరావు, జోనల్ సూపర్వైజర్ బి. నాగేశ్వరరావు, వంశీ, క్లస్టర్ లింక్ వర్కర్ ఎం. మెర్సీ, మరియు మెంటర్ నాయక్ పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం ఎప్పుడు?

## ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు..

**పెన్ పవర్ గుంటూరు జూన్ 7**

భారతదేశంలో స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు నేడు ఉన్నత స్థానంలో ఉన్న నాయకులు అధికారులకు వైద్యం చేసిన ఘనత ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన ఘనత నిత్యం ప్రజాసేవ చేయుచున్న ఘనత ప్రజలకు ప్రజా వైద్యుడిగా కుటుంబ సభ్యుని గా స్నేహితుడిగా ఆపద్బాంధవుడుగా దేవుడిగా ప్రజలు అభిమానిస్తారు గౌరవిస్తారు ఆదరిస్తారు ప్రజల మన్ననలతో నాటి నుండి నేటి వరకు జీవనం సాగించుచున్న ఏకైక వ్యవస్థ గ్రామీణ వైద్యుల వ్యవస్థ ప్రజలకు బాధ వస్తే గుడికి వెళ్తారు నమాజ్ చేస్తారు ప్రజలకు ఆరోగ్యం బాగోకపోతే మొట్టమొదటిగా వెళ్ళేది గ్రామీణ వైద్యుడు వద్దకు మాత్రమే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రిలో కట్టినప్పటికీ ఆపరేషన్ చేసే సమయంలో కూడా గ్రామీణ వైద్యుడు లేనిదే ఆపరేషన్ చేయించుకొని ప్రజలు నేటికీ ఉన్నారు కొడుకు లేకున్నా అల్లుడు లేకున్నా గ్రామీణ వైద్యుడు తోడుంటే చాలు అనే ధైర్యం ప్రజలకి ప్రభుత్వాలు పట్టించుకోకుండా ప్రజల దీవెనలతో ఆశీస్సులతో వారి ఆదరభిమానాలతో జీవనం సాగించుచున్న గ్రామీణ వైద్యులు ప్రజల కొరకు తమ ప్రాణాన్ని సైతం కొన్ని సందర్భాల్లో లెక్కచేయక ప్రథమ చికిత్స చేయుచున్న గ్రామీణ వైద్యులు దేవుడితో సమానంగా ప్రజలు భావిస్తారు మంచితనానికి సహాయానికి మారుపేరు గ్రామీణ వైద్యుడు ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు గ్రామీణ వైద్యుడు వద్దకు వచ్చి మీ సహాయ సహకారాలు తప్పనిసరిగా అందివ్వాలని కోరడం జరుగుతుంది గ్రామీణ వైద్యుల సమస్యలు అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం స్వతంత్రం వచ్చిన నాటి నుండి జరుగుతుంది. నేటి వరకు శాశ్వత పరిష్కారం లేదు. ఆ ప్రయత్నం కూడా ప్రభుత్వాలు చేయకపోవడం దురదృష్టం కీర్తిశేషులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ వైద్యుల కొరకు ట్రైనింగ్ క్లాసులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తర్వాత గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేసిన నాయకులు కూడా లేదు



అని చెప్పాలి ఎన్నికల సమయంలో కనిపించే గ్రామీణ వైద్యులు రాజకీయ నాయకులకు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మంత్రివర్యులు గ్రామీణ వైద్యులకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఉండడం దురదృష్టం మరల ఐదు సంవత్సరాలు కి వచ్చే ఎన్నికల సమయంలో అవసరమైనప్పుడు గ్రామీణ వైద్యులకు మరల హామీలు ఇవ్వడం హామీలు నమ్మి మోసపోవడం గ్రామీణ వైద్యులకు పరిపాటిగా మారింది చిత్తశుద్ధి లేని రాజకీయ నాయకులు ఓటు బ్యాంకుగా భావించే నాయకులు గ్రామీణ వైద్యుల వ్యవస్థను ఎన్నికల సమయంలో మాత్రమే హామీల వరకు మాత్రమే పరిమితం గా భావిస్తున్నారు నాటి నుండి నేటి వరకు జరుగుచున్నది కోట్ల రూపాయలతో కార్పొరేట్ ఆసుపత్రిలు నిర్మించి లక్షలలో బిల్లులు వసూలు చేస్తున్నారు అని ప్రజలు బయ పడి గ్రామీణ వైద్యుల వద్దకు వచ్చి వైద్యం కావాలి అని అడగటం జరుగుతుంది కొందరు స్వార్ధ పరుల చేతిలో అవినీతి అధికారులను ప్రోత్సహిస్తూ గ్రామీణ వైద్యుల వ్యవస్థను పూర్తిగా లేకుండా చేయాలని సంకల్పంతో కొందరు స్వార్ధపరులు చేయుచున్న విషయం ప్రభుత్వానికి ప్రజలకు తెలుసు న్యాయస్థానాలు గ్రామీణ వైద్యుల వ్యవస్థ ప్రజలకు అవసరం గ్రామీణ వైద్యులు పట్టణాలలో పల్లెలలో మురికి వాడల్లో ప్రజల చికిత్స చేయుచు ప్రజల ప్రాణాలను కాపాడుతున్న విషయం న్యాయస్థానాలు కూడా అంగీకరించినవి కొందరు స్వార్ధపరులు న్యాయస్థానానికి అబద్ధపు సాక్షాలను ప్రవేశపెట్టి గ్రామీణ వైద్యుల వ్యవస్థ లేకుండా చేయాలని ప్రయత్నం చేయుచున్న మాట వాస్తవం ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవటం మంత్రులు కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దురదృష్టం కొందరు చోటా నాయకులు వారి గొప్పల కొరకు గ్రామీణ వైద్యుల వ్యవస్థను వారికి అనుగుణంగా ఉపయోగించుకోవడం గ్రామీణ వైద్యులకు మేలు చేస్తామని చెప్పి ప్రభుత్వం వద్దకు వెళ్లి గ్రామీణ వైద్యుల వ్యవస్థను తొలగించాలి అని చెప్పే మోసపూరితమైన నాయకులు ఎందరో అలాంటి వారిని నమ్మి మోసపోవడం గ్రామీణ వైద్యుల అమాయకత్వం నమ్మినవాడు ఉన్నప్పుడు మోసం చేసేవాడు ఉంటాడు ప్రతిరోజు ప్రతి ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పడినప్పుడు గ్రామీణ వైద్యుల సమస్యలు శాశ్వత పరిష్కారం చూపుతారని ఆశగా ఎదురు చూడటం తప్ప ఏమి చేయలేని దీనస్థితిలో గ్రామీణ వైద్యులు ఉండడం దురదృష్టకరం నిజాయితీగల రాజకీయ నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ జాతీయ ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు..

# త్యాగానికి ప్రతీక బక్రీద్ భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్, 7**

నున్న టీచర్స్ కాలనీ మక్కా మస్జీద్ లో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో బక్రీద్ పండగ నమాజ్ చేయడం జరిగింది. ఈ నమాజ్ లో మస్జీద్ ఇమామ్ మహ్మద్ గౌస్ గారు పాల్గొని నమాజ్ చదివించడం జరిగింది. అనంతరం ఇమామ్ గౌస్, షేక్ నాగుల్ మీరా మాట్లాడుతున్నావ్, త్యాగం,భక్తి, విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ అన్నారు ఈ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటు కుర్బానీ ఇస్తాం అని ఈ కుర్బానీ మాంసం లో మూడు వాటాలు వేసి ఒకటి కుటుంబ సభ్యులకు రెండు ఇంటి వారికీ మూడు పేదలకు పంచడం జరుగుతుంది అన్నారు. అందరూ కుటుంబ సభ్యులతో కలిసి మెలసి ఉండాలని కలసివుంటే కలదు సుఖం అన్నారు ప్రతి ఒకరిలో సోదరా భావం ఐక్యత పెరగాలని కోరుకుంటూ ముస్లిం సోదరా, సోదరి మణులందరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు సత్తార్, ఖాన్ గారు, బాషా, హామీద్ ఖాన్, వాహేద్ ఖాన్,తదితర కమిటీ ప్రతినిధులు పెద్దలు సోదరులు పెద్ద సంఖ్యలో ఈ నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హజ్రత్ ఇబ్రహీం త్యాగం,ప్రేమ,కరుణకు ప్రతీక బక్రీద్..తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



**పెన్ పవర్ గుంటూరు జూన్ 7**

మత సామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినం ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నశిర్ అహ్మద్ గారిని కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ త్యాగం,ప్రేమ,కరుణ,మతసామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినమని బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకోవాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ఈ పండుగ చేసుకుంటారని మతాలకు అతీతంగా ప్రజలంతా ప్రేమానురాగాలతో జీవించాలని మతం వేరైనా మానవులమంతా ఒకటేనని ప్రతి పండుగ మనకు గుర్తు చేస్తుందన్నారు బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకునే విధంగా అల్లా అనుగ్రహించాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆకాంక్షించారు.

# మనవళ్లే దాడి చేశారంటూ స్టేషన్లో కేసు నమోదు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 07 :**

మండలంలోని కొండవీడు గ్రామంలో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. ఒకరికి అమ్మమ్మ, మరోకరికి నాయినమ్మ అయ్యే వృద్ధురాలిపై దాడి చేశారంటూ బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండవీడు గ్రామానికి చెందిన తోట లక్ష్మీకాంతమ్మ తన మనవళ్లు మహేష్‌బాబు, దమ్ము రామారావులకు తరచు డబ్బులు ఇస్తుంటుంది. ఈ విషయాన్ని వారి తల్లులకు చెప్పిందని ఆగ్రహిస్తూ ఈనె 4వ తేదీన మహేష్‌బాబు తన నాయినమ్మపై గొడవపడి జుట్టుపట్టుకుని కొట్టాడంటూ ఫిర్యాదులో ఫిర్యాదులో పేర్కొంది. దాడి చేయగానే ఆమె కొండవీడు నుంచి చిలకలూరిపేటలో నివాసం ఉంటున్న తన కుమార్తె మాధవి వద్దకు వెళ్లింది. అయినా ఆమెకు ఫోన్లు చేసి మనవళ్లు వేధింపులకు గురి చేయడంతో పోలీసులను ఆశ్రయించి తన గోడును విన్నవించుకుంది. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.



# కారంపూడిలో హాస్పిటల్ ప్రారంభం






**పెన్ పవర్ కారంపూడి జూన్ 7**

నిరుపేదలకు వైద్య సేవలు అందించటానికి హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని వైద్యులు కె. శంతన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడి లోని. వసంతరావు గారి హాస్పిటల్ పాత స్టేట్ బ్యాంకులో హాస్పిటల్ ఏర్పాటు చేసి గైనకాలజిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జరీ లు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొని రావటం జరిగిందని, అధునాతన వైద్యం సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు అందించనున్నట్లు తెలిపారు. పల్నాడు ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా కారంపూడి లోనే వైద్యశాల ఏర్పాటు చేసామని డాక్టర్. కె. శంతన్ తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ వసంతరావు న్యాయవాదులు.చల్లా వెంకటేశ్వరరావు, భవనం నరసింహారెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆర్థిక సహాయం

## కావూరు గ్రామానికి చెందిన విద్యార్థికి రూ. లక్ష ఆర్థిక సాయం చేసిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ

## చికలూరిపేటలో తహసీల్దార్ చేతుల మీదుగా విద్యార్థికి చెక్కు అందజేత

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 07**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పల్లపు శ్రీహర్షకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ రూ. లక్ష ఆర్థిక సహాయం చేసింది. చిలకలూరిపేట మండలం కావూరి గ్రామానికి చెందిన పల్లపు శ్రీహర్ష విజయవాడలోని శ్రీచైతన్య స్కూలులో చదివి ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 921 మార్కులు సాధించాడు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు శ్రీహర్షను అభినందిస్తూ తదుపరి ఇంజనీరింగ్ విద్య కోసం గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రోత్సాహకంగా రూ.1,00,000 నగదు బహుమతిని అందజేసింది. శనివారం చిలకలూరిపేట తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ చేతుల మీదుగా సదరు చెక్కును విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. విద్యా, వైద్య పరంగా ప్రజలకు ఉపయోగపడే పనులు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తుండడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలని కోరారు.




సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని సూచించారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నత విద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణతో పూర్తి చేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని కోరారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి - పర్యావరణాన్ని కాపాడండి

## కోర్టు ఆవరణలో న్యాయమూర్తి స్వాతి అవగాహన కార్యక్రమం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 07**

పేటలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో న్యాయమూర్తి స్వాతి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయమూర్తి స్వాతి, పలువురు న్యాయవాదులు మొక్కలు నాటారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో కూడా తెలియజేశారు.

# శ్రీ ప్రతిభ మహిళా కళాశాల అద్భుత ఫలితాలు




**కందుకూరు పెన్ పవర్, జూన్ 7**

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో శ్రీ ప్రతిభ మహిళా జూనియర్ కళాశాల – కందుకూరు కు చెందిన విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు అని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ తెలిపారు. ఎంపీసీ విభాగంలో అంద్రా దీపిక 470 మార్కులకు గాను 465 మార్కులు, బైపిసి విభాగంలో దేవెండ్ల పూజిత 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాల్గో ర్యాంక్ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల సీఈఓ జయప్రకాష్ నారాయణ్ విద్యార్థినిలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం సాధించడంలో తమ పిల్లలకు తోడుగా నిలిచిన తల్లిదండ్రులకు, అలాగే నిరంతర శ్రమతో బోధించిన బోధన బోధేతర సిబ్బందికి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కందుకూరులో గత సంవత్సరం మాత్రమే స్థాపించబడిన ఏకైక మహిళా జూనియర్ కళాశాల అయిన శ్రీ ప్రతిభ మహిళా కళాశాల మొదటి నుంచే అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ విద్యా ప్రమాణాలను నిరూపిస్తోంది అని అన్నారు.

# ఆక్స్ ఫర్డ్‌లో రాష్ట్ర ర్యాంకుల పరంపర




**కందుకూరు పెన్ పవర్, జూన్ 7**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కందుకూరు ఆక్స్ఫర్డ్ రాష్ట్ర ర్యాంకుల పరంపరను విద్యార్థులు కొనసాగించి విజయకేతనం ఎగురవేశారని ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కందుకూరు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ఎప్పటిలాగే తిరుగులేని ప్రతిభ కనబరిచారు అని భాస్కర్ రావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో470 మార్కులకు గాను 466 మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు అని తెలిపారు. సాయి గీతిక (466) త్రిష జ్ఞ(466) నేహా(466) జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో కనీజ్ ఫాతిమా 440 మార్కులకు గాను 435 తో టాప్ మార్కులు సాధించింది. అలాగే జూనియర్ సీఈసీ లో (టౌన్ ఫస్ట్) సాయి పూజ (467/500) సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది అని అన్నారు. అంతే కాకుండా అత్యధిక ఉత్తీర్ణత శాతంతో విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు అని అన్నారు. ఎప్పటిలాగే అటు జాతీయస్థాయి ఐఐటి ర్యాంకులతోనూ ఇటు ఐపిఈ మార్కులతోనూ అద్భుత ఫలితాలను సాధిస్తూ.. ఏ ఒక్కరో ఇద్దరో కాకుండా.. అత్యధిక విద్యార్థులు టాప్ మార్క్స్ ను సాధిస్తూ తమదైన శైలిలో దూసుకుపోతున్న ఆక్స్ఫర్డ్ విద్యార్థులను, అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# నూతన వరుడుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 7**

చంద్రశేఖరపురం మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన బంకా మాల కొండయ్య కుమారుడు వివాహం సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కాబోయే వరుడును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి కోనంగి వెంకట కొండయ్య, సీతారామయ్య, బంక మాలకొండయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం

## అంకమ్మ తల్లి ఆలయ పునః నిర్మాణం అద్భుతం –మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## అంకమ్మ తల్లి ఆలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా మారుస్తా –ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

















**కందుకూరు పెన్ పవర్ జూన్ 7**

దేవాదాయ శాఖలో ఇచ్చిన ప్రతి హామీని గత సంవత్సర కాలంలో నెరవేర్చినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం కందుకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన జరిపారు. తొలుత కందుకూరు పట్టణ ప్రజల ఇలవేలుపు అంకమ్మతల్లి దేవాలయంలో మంత్రి ఆనం, ఎం ఎల్ ఎ ఇంటూరి నాగేశ్వరరావు తో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంకమ్మతల్లి దేవాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ కు భూమిపూజ చేశారు. అనంతరం ఆర్ టి సి ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ కు భూమిపూజ చేసి, నేరుగా చుండి గ్రామానికి చేరుకుని, చుండి నుండి కాకర్లపాలెం, చిన్నమ్మపాలెం, గాంధీ నగర్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. అక్కడ నుండి మాలకొండ కు చేరుకుని నూతనంగా నిర్మించ తలపెట్టిన దార్మిటరీ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం శ్రీ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నిత్య అన్నదాన ప్రసాదం పథకాన్ని స్వయంగా మంత్రి, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎం ఎల్ ఎ లతో కలసి పరిశీలించారు. భోజనం రుచి, శుద్ధి తదితరాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే భక్తులతో కలసి మంత్రి సైతం భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందువల్లే గతంలో కంటే 30 శాతం అధికంగా భక్తులు దేవాలయాలను దర్శించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాల పునర్నిర్మాణానికి 500 కోట్లు వ్యయం చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే క్రమంలో ధూప దీప నైవేద్యాలకు పదివేల రూపాయలు ఇస్తున్నామన్నారు. అలాగే అర్చకుల సంభావనను 15 వేలకు పెంచామన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండళ్లలో బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ వర్గాలకు చెందిన ఇద్దరు సభ్యుల్ని నియమించే విధంగా చట్ట సవరణ చేసామన్నారు. అలాగే వేదం చదివిన వారికి మూడు సంవత్సరాల పాటు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ సంభావన మంజూరు చేసామన్నారు. దీనివల్ల 6 వేల మంది వేద పండితులకు లబ్ధి కలుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 6 – ఏ కేటగిరి లోని 148 ఆలయాలకు గాను 70 ఆలయాల్లో నిత్య అన్నదాన ప్రసాదం ప్రారంభించామన్నారు. ఇందులో మాలకొండ దేవస్థానం కూడా ఉన్నదన్నారు. వీలైనంత త్వరలో మిగిలిన వాటిలో కూడా ప్రారంభించిందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా దేవాలయాల పూజాధికాలలో అధికారుల ప్రమేయం ఉండకూడదనేది ప్రభుత్వ నిర్ణయమన్నారు.

**అంకమ్మతల్లి దేవాలయ పునః నిర్మాణ పనులు త్వరలో పూర్తి**

ఆలయ నిర్వహణ కష్టమైన నేటి పరిస్థితుల్లో పట్టణ నడిబొడ్డున ఉన్న అంకమ్మ తల్లి దేవాలయ ఆవరణ స్థలాన్ని ఆదాయ మార్గంగా మార్చే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని పట్టణ పెద్దలు, ఎం ఎల్ ఎ ఆలోచన చేశారన్నారు. ఇందులో షాపులు నిర్వహించేవారు లీజుదారులే గాని హక్కుదారులు కాదన్నారు. హక్కుదారుగా కేవలం అంకమ్మ తల్లి అమ్మవారే ఉంటారని తెలిపారు. అమ్మవారికి నిత్య కైంకర్యాలతో పాటు ప్రతి సంవత్సరం జాతర నిర్వహించేందుకు అందరి అభిప్రాయాలు సేకరించి ఒక విధానం రూపొందిస్తామన్నారు.

**మాలకొండ అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్మించిన అతిధి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులతో మాట్లాడారు. భోజనం రుచి గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఒకసారి 300 మంది భక్తులు భోజనం చేసే అవకాశాలు ఉన్నాయని, త్వరలో ఒకేసారి వేయి మంది భక్తులు భోజనం చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చర్యలు చేపడతామన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కందుకూరు విచ్చేయడం శుభ పరిణామమని అన్నారు. అంకమ్మ తల్లి దేవాలయం అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మాత్రమే కావాల్సిన వనరుల కోసం షాపులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. షాపుల ద్వారా వచ్చే ఆదాయంతో అమ్మవారి నిత్య కైంకర్యాలు పండుగలు తిరునాళ్ళు దీపదూప నైవేద్యాలు అన్నిటికీ ఉపయోగించవచ్చని వివరించారు. గుడి ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మంత్రి సహాయం ముఖ్యమంత్రి సహాయం తీసుకుంటానని చెప్పారు. అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ పుణ్య క్షేత్రంగా చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు పర్యటించేలా ఒక ఆధ్యాత్మిక క్షేత్రంలా రూపొందించాలని అందుకు కందుకూరు ప్రజలందరూ సహకారం



అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, మాలకొండ ఆలయ ఈవో సాగర్ బాబు, అంకమ్మ తల్లి దేవస్థానం ఈవో కార్తీక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, శిల్పి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, ఒంగోలు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కరరావు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కొడాలి కోటేశ్వరరావు, అల్లం వెంకటేశ్వర్లు, సోమినేని రవీంద్ర, మంచిరాజు మురళీమోహన్, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, ముచ్చు వేణు, మేడ మల్లికార్జున, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, కూనం నరేంద్ర, కాకుమాని హర్ష, గొర్రెపాటి మాధవరావు, అడపా రంగయ్య, వలేటి నరసింహ చుండూరి శ్రీనివాసరావు, సవిడిబోయిన వెంకటకృష్ణ. కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవ, కామినేని అశోక్, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరు శైలజ, జొన్నలగడ్డ రమణమ్మ, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మాజీ కౌన్సిలర్ వైసిపి నాయకులు జెనిగరల్ల మహేంద్ర యాదవ్ నేడే భారీ కార్యకర్తలు పాతూరు తన అభిమానులతో కలసి టిడిపిలో చేరిక



**కావలి పెన్ పవర్ జూన్ 7**

కావలి పట్టణంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి అలాగే మాజీ కౌన్సిలర్ వైఎస్ఆర్సిపి కి బలమైన సపోర్టర్ నాయకుడు కావలి పట్టణమే కాకుండా నియోజకవర్గం లో జనిగర్ల మహేంద్ర యాదవ్ తెలియని వారు అంటూ ఎవరు ఉండరు. తను ప్రతి సంవత్సరం పేదలకు అన్నదాన కార్యక్రమం అయ్యప్ప మాలలు వేసిన వారికి కావలి పట్టణంలోనే కాదు నియోజకవర్గంలో 40 రోజులపాటు ఉచితంగా తన లేవుట్లులో అయ్యప్ప స్వాముల వారికి ఉదయం టిఫిన్, భోజనం, రాత్రి బిక్ష నిరంతరం ప్రతి సంవత్సరం తన తను ఈ సేవలను సాగిస్తుండడమే కాకుండా అయ్యప్ప భక్తులను తను సొంత ఖర్చులతో శబరిమలైకి తీసుకువెళ్లే వారు కావలి పట్టణంలో నియోజకవర్గంలో జనిగర్ల మహేంద్ర అంటేనే ఒక బ్రాండ్ తను రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగా ఎదిగి ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ తను సాధారణ జీవితాన్ని జీవించడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించినది. సుదీర్ఘంగా 25 సంవత్సరాలు తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఈ 25 సంవత్సరాలు, ఎవరు ఎన్ని పార్టీలు మారినప్పటికీ ఎంతమంది పార్టీలు మారినప్పటికీ తను మాత్రం ఏ పార్టీలు మారకుండా ఒకే పార్టీలోఉంటూ, ప్రతి సంవత్సరం కృష్ణుడు గుడి దగ్గర జరిగే ప్రతి కార్యక్రమంలో తను పాలు పంచుకుంటూ తన సొంత ఖర్చులతో అక్కడి కార్యక్రమాన్ని వ్య య, ప్రయాసలువడ్డీ నిర్వహించడం పాత ఊరు ప్రజల మొత్తం తను అంటే ఒక మంచితనాన్ని సంపాదించుకొని అక్కడి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. 20 24 ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘోరంగా పరాభవంచెందింది. అయితే ఎంతమంది తెలుగుదేశం పార్టీకి వెళ్లినప్పటికీ కూడా తను అదే పార్టీలో కొనసాగిస్తున్నారు. కానీ తప్పని పరిస్థితుల్లో పార్టీ మారవలసి వస్తుందని విశ్వసినీయ సమాచారం. మరి ఆదివారం తను భారీ గా కార్యకర్తలతో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరనున్నట్లు తెలిపారు. మరి పార్టీలో తనకు స్థానం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# తెలుగుదేశం పార్టీలో నూతనంగా చేరే వారిపై ఎమ్మెల్యేలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

**కావలి పెన్ పవర్ జూన్ 7**

రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించడం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ఇతర పార్టీ నాయకులు చేరడం అధికారంలో ఉండీ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను నాయకులని విస్మరిస్తున్నట్లు తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయానికి కావలి పట్టణానికి చెందిన మోతే క్రాంతి కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి ఫిర్యాదు చేయడం జరిగింది. సోషల్ మీడియా ఇంచార్జ్ అయినా ఇతర పార్టీ నాయకులైనా పార్టీలోకి చేరి తమను ఇబ్బందికరంగా చేస్తున్నారంటూ సీనియర్ నాయకులకు పదవులు



లేకుండా చేస్తున్నారుఅంటూ కేంద్ర కార్యాలయానికి 20-05-2025 తేదీన ఫిర్యాదు చేయడంజరిగింది. ఈ ఫిర్యాదు స్వీకరించిన పార్టీ అధిష్టానం స్పందించి ఒక పత్రిక ప్రకటన చేయడం జరిగింది. ముఖ్యంగా ఇతర పార్టీ నాయకులు తెలుగుదేశం లో పార్టీలోకి చేరే ముందు తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో సమాచారం అందించి అనంతరం వారి గురించి విచారించిన అనంతరం పార్టీ అధిష్టానం మేరకు వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటన ను విడుదల చేశారు.

# స్త్రీలను గౌరవించే రాష్ట్రంలో, మహిళా ద్వేషి జగన్‌కు స్థానం లేదు

**జగన్ తక్షణమే సాక్షి టీవీ ఘటనపై రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి : ప్రత్తిపాటి.**

**తన అవినీతి ఛానల్ లో పనిచేసే బుద్ధిహీనులు చేసిన వ్యాఖ్యలకు జగనే బాధ్యుడు : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 07**

జగన్ కు తొలినుంచీ మహిళలంటే చిన్నచూపే. కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లినే గౌరవించని వ్యక్తి, వారి సంతోషాన్ని జీర్ణించుకోలేని వ్యక్తి ఇతర మహిళల్ని గౌరవిస్తాడు అనుకోవడం దురాశే. అవినీతి సొమ్ముతో పెట్టిన సొంత మీడియా చేతిలో ఉందికదా అని జగన్ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తాను.. గిట్టని వారిని తూలనాడతాను అంటే సహించేది లేదు. రాజధాని మహిళల్ని కించపరిచిన సాక్షి ఛానల్ కు, ఆ టీవీ సిబ్బందికి.. దాని సృష్టికర్త జగన్ కు రాష్ట్ర మహిళలు తగిన బుద్ధి చెప్పాలి. మరోమారు ఏ మహిళ గురించి అయినా చులకనగా మాట్లాడాలంటే భయపడేలా శాస్తి చేయాలి. సృష్టికి మూలమైన స్త్రీమూర్తుల్ని గౌరవించలేని వారు అసలు మనుషులే కారు. నిత్యం స్త్రీలను పూజించి, గౌరవించే భరతమాత ముద్దబిడ్డల మధ్యన, ముఖ్యంగా రాష్ట్రంలో జగన్ లాంటి మహిళా ద్వేషికి స్థానం లేదు. తన అవినీతి ఛానల్ లో పనిచేసే బుద్ధి హీనులు రాజధాని మహిళలపై చేసిన సంస్కార హీన వ్యాఖ్యలకు ముమ్మాటికీ జగన్మోహన్ రెడ్డే బాధ్యుడు. సాక్షి ఛానల్, పత్రిక సృష్టికర్తగా జరిగిన తప్పుకు నైతిక బాధ్యత వహిస్తూ జగన్ తక్షణమే రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి, రాజధాని మహిళల్ని బేషరతుగా క్షమాపణలు వేడుకోవాలి. విలువులకు తిలోదకాలిచ్చి వ్యక్తిగత ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవహరిస్తోన్న జగన్ అవినీతి మీడియాపై కఠిన చర్యలు చేపట్టాలి. సాక్షి ఛానల్.. పత్రిక పుట్టుక నుంచి తగిన విచారణ జరిపి, పత్రికా స్వేచ్ఛ ముసుగులో అడ్డగోలుగా చేస్తున్న దుష్ప్రచారంపై లోతుగా విశ్లేషించాల్సిన బాధ్యత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్రప్రభుత్వంపైనే ఉంది . అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# సమాజాసేవాభివృద్దె ధ్యేయం





**పెన్ పవర్, జూన్ 7,అద్దంకి**


సమాజాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నట్లు సంతమాగులూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు సమ్మె బోయిన గురు యాదవ్ అన్నారు. శనివారం రోజు బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన ముస్లిం సోదరులతో కలసి ఈద్ గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నియోజకవర్గం సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామం లో ముస్లిం సోదరులు మీద అభిమానం తో స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురుయాదవ్ తండ్రి అయిన సన్నెబోయిన వెంకటేశ్వర్లు సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయల సొంత నిధులతో ఈద్ గా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు సర్పంచ్ గురుయాదవ్ , మాజీ ఎంపీపీ ఏడుకొండలు, ఈద్ గా నిర్మాణం దాత సన్నెబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



ఈద్గా నిర్మాణ దాతకు ఘన సన్మానం అనంతరం ఈద్ గా నిర్మాణ ధాత సన్నెబోయిన వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులందరూ,కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

ఈద్ గా నిర్మాణానికి స్థలాన్ని షేక్ మస్తాన్ వలి... సుఫియా గార్లు ఇచ్చారు..: ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ షేక్ మాభూసైదా మరియు ముస్లిం పెద్దలు,యువత పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.

# ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాల్లో శ్రీ వశిష్ట కాలేజీ మంచి ఫలితాలు




**కావలిపెన్ పవర్ జూన్ 7**

కావలి పట్టణంలో స్థానిక పుల్లారెడ్డి నగర్ లో శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల స్థాపించి అతి కాలంలోనే వరుసగా కావలి పట్టణంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో వరుసగా ర్యాంకులు సాధిస్తూ, విద్యార్థుల ఫలితాల్లో మంచి ప్రతిభను కనపరిచి ఉన్నత స్థానంలో నిలిచిన సంస్థ శ్రీ వశిష్ట విద్యాసంస్థ. అలాగే ఇంప్రూవ్మెంట్ లో కూడా ఈ విద్యా సంస్థల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి పాఠశాలకు కీర్తి పతాకములు ఎగరవేసిన విద్య కుసుమాలకు కళాశాల కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి వారికి అభినందనలు తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన విద్యతో, పాటు హాస్టల్ వసతి విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, విద్యాబోధనలో మేటిగా నిలవడం జరిగిందని, అలాగే ప్రతి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి, కీర్తి,ప్రతిష్టలు కళాశాలకు తీసుకువచ్చిన వారిని ప్రత్యేక గా అభినందించారు. అలాగే ఉపాధ్యాయులకు, సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు





**సీతారాంపురం పెన్ పవర్-జూన్ 7**

సీతారాంపురం మండలంలో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అయ్యావారిపల్లి . రంగ నాయుడు పల్లి. బసినేనిపల్లి. ఘనంగా ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు బక్రీద్ పండుగని ఘనంగా జరుపుకున్నారు. సీతారాంపురం గ్రామంలో ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బక్రీ ద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇమాములు వాళ్ళకి ఖురాన్ యొక్క సందేశాన్ని వివరించారు. ఇమాములు మాట్లాడుతూ. ముస్లిం ప్రధాన పండుగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈద్ అల్ ఆధా. చరిత్ర అనేది మహమ్మద్ ప్రవక్త యొక్క విశ్వాసం. మరియు దేవుడికి తన కుమారుని త్యాగం చేయడానికి ఉన్నత త్యాగం చేయాలని నిర్ణయం యొక్క గుర్తు అని తెలిపారు. బక్రీద్ పండుగ ఈ త్యాగం దైవ సంకల్పం వల్ల విధేయతను గుర్తు చేస్తుందని తెలిపారు. తరవాత ముస్లిం సోదరులు నమాజు చేసుకొని ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మహిళలను కించపరుస్తున్న వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్ గుంటూరు జూన్. 7**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళను తీవ్రంగా కించపరిచేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు, ఆ పార్టీ చానల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు తమకు ఓటు వేయలేదని అక్కసు వైసిపి నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందని, రాష్ట్రంలో వైసీపీ నేతలు మృగాల మాదిరిగా మారిపోయి ఇష్టానుసారం ప్రవర్తించటం వారి బరితెగింపుకు నిదర్శనం అని వారికి త్వరలోనే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదనీ హెచ్చరించారు. మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని, మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే



హెచ్చరిస్తున్న కూడా వైసిపి నేతలు నోరు పారేసుకుంటున్నారని, మహిళలను కించపరిచేలా ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. అసలు జగన్ రెడ్డి, భారతీ రెడ్డిలు తమ అధికార కాంక్ష కోసం తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను తీవ్రంగా వాడుకొని, ఇంటి నుండి తరిమి వేయటం చూస్తే వారికి మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో అర్థం అవుతుందనీ, అధికారంలో ఉన్నప్పుడు అమరావతి మహిళలను కొట్టించటం, తీవ్ర అసభ్య పదజాలంతో దూషించటం మర్చిపోకముందే, అధికారం కోల్పోయిన కూడా మహిళలను ఇంత అసభ్య పదజాలంతో దూషించటం, ఇటువంటి వారిని పెట్టీ డిబెట్లు పెట్టిన సాక్షి యాజమాన్యం వై.యస్ భారతీ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని, దూషించిన కృష్ణంరాజును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి వెంటనే శిక్షించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

# వైభవంగా నాయనపల్లి చుందూరి లంప వారి సంబరాలు ప్రారంభం






**వేటపాలెం,పెన్ పవర్, జూన్ 07**

స్థానిక నాయన పల్లి లోని చుందూరులంప గ్రామస్తులు శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా శనివారం దేవర ఇంటి వద్ద పూజలు నిర్వహించి సంబరాలు ప్రారంభించినట్లు పెద్ద చెట్లు చుండూరు వెంకటేశ్వర్లు, పొగడదండ శ్రీనివాసరావు, బాణాల సాంబశివరావు, సోమిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పోతురాజు స్వామి వారికి బోనం సమర్పించినట్లు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించినట్లు వారు పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి మహాలక్ష్మి అమ్మవారికి అంకమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లికి, పసుపు, కుంకుమలు, వడపప్పు, పానకాలు, నైవేద్యం చెల్లించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ తాళాలతో కనకతప్పెట్లతో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించి నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చుండూరి అర్జున్ రావు, బాణాల పెద్దన్న, పొగడ దండ వెంకటేశ్వర్లు, చుండూరి సుబ్బయ్య, గంటా వెంకటేశ్వర్లు చుండూరు మస్తాన్రావు , తదితరులు తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొకులు చెల్లించుకున్నారు.

## బక్రీద్ నమాజ్ దువా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**హజ్రత్ ఇబ్రహీం త్యాగం,ప్రేమ,కరుణకు ప్రతీక బక్రీద్...**

**మత సామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినం...**

**ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు...**

**నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు....**



**నరసరావుపేట పెన్ పవర్ జూన్ 07**

త్యాగం,ప్రేమ,కరుణ,మతసామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినమని బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా??చదలవాడ అరవింద బాబుఅన్నారు. షాదీఖానా ఈద్గా నందు బక్రీద్ నమాజ్ దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ఈ పండుగ చేసుకుంటారని మతాలకు అతీతంగా ప్రజలంతా ప్రేమానురాగాలతో జీవించాలని మతం వేరైనా మానవులమంతా ఒకటేనని ప్రతి పండుగ మనకు గుర్తు చేస్తుందన్నారు బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకునే విధంగా అల్లా అనుగ్రహించాలని ఆకాంక్షింస్తున్నామన్నారు.

## భగ భగ మంటున్న భానుడు

**- ఉదయం 9 గంటలకే భానుడు ప్రతాపం**

**- అల్లాడుతున్న ప్రజలు, జీవరాసులు**

**పెన్ పవర్, జూన్ 7, అద్దంకి**

ఎండలు మండిపోతున్నాయి.గత మూడు రోజుల నుంచి ఉదయం నుంచే భానుడు భగభగమంటూ ఎండ ప్రభావం చూపిస్తున్నాడు. నడినెత్తిన సూర్యుడు భగభగ మంటుండడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. రోహిణీ కార్తెలో రోళ్లు పగులు తాయని పెద్దలు చెప్పిన మాట వాస్తవమన్నట్లుగా నిప్పుల కుంపటిలా ఎండ వేడి వేధిస్తోంది. ఒక్కసారిగా 40 డిగ్రీలకు చేరుకుంది. కొద్దిసేపు ఫ్యాను తిరగకపోతే చెమటలతో దేహమంతా తడిసిపోతోంది. ఉదయం 6 గంటల నుంచే ఎండ వేడి మొదలవుతోంది. 10 గంటల కల్లా తీవ్రరూపం దాలుస్తోంది. ఇదే పరిస్థితి మరి కొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉందంటున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొబ్బరి నీళ్ళు, చల్లటి నీళ్ల తీసుకోవాలనుకున్నారు,.తలకి టోపి, లాంటివి ధరించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. ప్రజలు ఎండలలో తగు జాగ్రత్తలు తీసుకొని ఎండ తీవ్రత రాకముందే ఇళ్ల కు చేరాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# జనసంద్రమైన మంగినపూడి సముద్ర తీరం..

**మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి..**

**వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, అమ్యూజ్మెంట్ రైడ్స్, సాంప్రదాయ హస్తకళల స్టాళ్లను పర్యాటకులు సందర్శించడంతో పెరిగిన రద్దీ..**

**అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ స్టాళ్లు..**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 07**

మసులా బీచ్ ఫెస్టివల్ కు గత రెండు రోజులుగా తరలి వస్తున్న అశేష పర్యాటకులతో మంగినపూడి బీచ్ సముద్ర తీరంలో మూడవ రోజూ శనివారం కోలాహాలం కొనసాగింది. వచ్చిన పర్యాటకులతో మంగినపూడి సముద్ర తీరం జనసంద్రాన్ని తలపించింది. వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుంచే పర్యాటకుల తాకిడి మొదలైంది. మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి చేశారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా.. హెలీ రైడ్, పార గ్లైడింగ్ ను ఎక్కి సరికొత్త అనుభూతి చెందారు. వాటిలో రైడింగ్ చేసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. మరోవైపు చిన్నారులే కాకుండా పెద్దలు సైతం గుర్రపు స్వారీ చేసేందుకు ఆసక్తి చూపారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో పెద్దలతో పాటు యువత సందడి చేశారు. బీచ్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన అనేక రకాల ఫుడ్ స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాళ్ల వద్ద రుచులను ఆస్వాదించారు. వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్,



సముద్రంలో బోట్ రైడింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, విజయ డైరీ పాల ఉత్పత్తులు, రోల్డ్ గోల్డ్, డ్రై ఫ్రూట్స్, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల



ప్రత్యేక వంటకాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయం తదితర స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒకవిధంగా బీచ్ ప్రాంగణం మొత్తం వివిధ రకాల వంటకాల సువాసనలతో నిండిపోయి పర్యాటకులను నోరూరించాయి. బీచ్ లో అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ లు స్టాళ్లు ఏర్పాటు చేశారు. రోల్డ్ గోల్డు నగలు, కలంకారి వస్త్రాలు కొనేందుకు స్టాళ్ల వద్ద అధిక సంఖ్యలో మహిళలు బారులుతీరారు.

# రాజకీయ విద్రోహ శక్తి పిన్నెల్లి..!

**ఫ్యాక్షన్ సంస్కృతిపై ఉక్కుపాదం..!**

**సోదర్ల అరెస్ట్ తో జెవిశెట్టి సోదర్లకు ఆత్మశాంతి..! -మచర్ల ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..!**






**వెల్దుర్తి: జూన్ 07 (పెన్ పవర్ న్యూస్)**

మాచర్ల నియోజకవర్గానికి పట్టిన పీడ, రాజకీయ విద్రోహ శక్తి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వెల్దుర్తి మండలం,గుండ్లపాడు గ్రామంలో ప్రత్యర్థుల చేతిల్లో హతులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల దశదిన కర్మ, సంతాప సభలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని.., వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.., జంట హత్యల కేసులో ఎంతటి వారున్నా.., వదిలే ప్రసక్తే లేదన్నారు. పచ్చని పల్లెల్లో పిన్నెల్లి సోదర్లు కాలుష్యాన్ని సృష్టించి.., విషబీజాలను నాటుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు, దౌర్జన్యాలతో నియోజకవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూసే.. ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. కుహనా ఫ్యాక్షన్ శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా కూటమి ప్రభుత్వం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే దాడులు చేయించి, అలజడులు సృష్టిస్తున్నారని ఆయన వాపోయ్యారు. పల్నాడు ప్రశాంతత కోసం సంఘ విద్రోహ శక్తులను చట్టప్రకారం శిక్షిస్తామన్నారు. జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**కోవర్టు రాజకీయాలు మానుకోకుంటే ఖబడ్దార్..!**

కోవర్టు రాజకీయాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని పిన్నెల్లి సోదర్లును ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. వెనకబడిన మాచర్ల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంటే.., పిన్నెల్లి సోదర్లు రాజకీయ పబ్బం కోసం నీచ రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆయన మండిపడ్డారు. వరికపూడిశెలను నిర్మించి.., పల్నాడు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందని ఆయన భరోసా చేశారు. నీలి, కూలి మీడియాలను అడ్డంపెట్టుకుని రెచ్చిపోతే.., ఊచలు లెక్కపెట్టడం ఖామమని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వాన్ని కించపర్చిచేలా పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెయ్యి వెన్నుపోటుల సమాహారం జగన్..!

## ద్రోహులతో నిండిన పార్టీ వైసీపీ..!

## -ఎమ్మెల్యే జూలకంటి ధ్వజం..!

**వెల్దుర్తి: జూన్ 07 (పెన్ పవర్ న్యూస్)**





వెయ్యి వెన్నుపోటులకు సమాహారం పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., అన్నీ వర్గాలకు వెన్నుపోటు పొడిచి.., సిగ్గులేకుండా వెన్నుపోటు దినం అని కార్యక్రమాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. పిన తండ్రికి .., కన్న తల్లికి, తోడబుట్టిన చెల్లెలకు వెన్నుపోటు పొడిచి వారి కుటుంబాలను వీధిన పడేసిన పరమ దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. బడుగు బలహీన, అనగారిన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా వారి వెన్ను విరిచి ఐదేళ్లు నరకం చూపించారని ఆరోపించారు. వైన్, మైన్, ల్యాండ్, శాండ్ కుంభకోణాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెన్ను విరిచి.., లక్షల కోట్లు దోచుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. చదువుకున్న యువత ఆశలపై నీళ్లు చల్లి.., వారి బంగారు భవిష్యత్తును అంధకారంలో పడేసింది మీరు కాదా అని ఆయన నిలదీశారు. ఎస్సీ - ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిన జగన్ రెడ్డి.. వారిని సామాజికంగా దెబ్బతీశారని వివరించారు. దుల్హన్ పథకాన్ని రద్దుచేసి, ముస్లింలను నిలువున మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని విధాలుగా మోసం చేసి.., నేడు వెన్నుపోటు దినం అంటూ రోడ్డెక్కడం హాస్యస్పదంగా ఉందన్నారు. అందుకే ప్రజలు జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బాగా బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అన్నీ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ.., ప్రజల మన్నలను పొందుతోందని చెప్పుకొచ్చారు. గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని లెక్కలు వేసుకుంటూ.., పథకాలకు అయ్యే ఖర్చులను బేరీజు చేసుకుంటూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎంతో నిబద్ధతతో ముందుకు పోతున్నారని వివరించారు.

**ఫ్యాక్షనిస్టులు, రౌడీ షీటర్లే మిత్రులు..!**

గంజాయి మామ జగన్ రెడ్డికి ఫ్యాక్షనిస్టులు, రౌడీ షీటర్లే మిత్రులని ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవా చేశారు. తెనాలిలో గంజాయి బ్యాచ్ పోలీసులపై దాడి చేసి.., హల్చల్ సృష్టిస్తే.., వారికి మద్దతు ఇచ్చి.. పరామర్శకు వెళ్లడం విడ్డూరమన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం మూడు హత్యలు, ఆరు దౌర్జన్యాలతో విరాజిల్లుతుంటే.. ఆయనకు పార్టీలో జిల్లా పదవులు కట్టబెట్టి.., ప్రోత్సహిస్తుంటారని విమర్శించారు. దందాలు, దౌర్జన్యాలు, దాడులు చేసేవారికి వైసీపీలో జగన్ రెడ్డి పెద్దపేట వేస్తారని ఆరోపించారు. అందుకే ఏపీలో సైకోలను సాగనంపి.., ప్రజాస్వామ్యానికి ప్రజలు పట్టం కట్టారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాబ్యాసంతో మానసిక వికాసం :కలెక్టర్



**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్, 7**

యోగాబ్యాసంతో మానసిక వికాసం సొంతం అవుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అన్నారు. విజయవాడ లోని యోగ స్ట్రీట్లో నగర పాలక ఆధ్వర్యంలో శనివారం 18 వ రోజు యోగసణాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటుందని అయన తెలిపారు, యోగాబ్యాసం ఆరోగ్యాకరమైన జీవనసైలికి దోహద పడుతుందని కలెక్టర్ అన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన సంచలన ఫలితాలు

**పెన్ పవర్ జూన్ 7 చల్లపల్లి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో చల్లపల్లి విజయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యున్నతమైన ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇయర్ గ్రూప్ నందు 1. మిరియాల వైష్ణవి 2. ఓలేటి భవ్య శ్రీ 3. బుస్సా భార్గవి 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచారు. 1. ఇంటి తేజస్విని 2. డొక్కు కీర్తన,3. గంజాల జోత్స్న,4. మతి జ్యోత్స్న,5. టేకు అఖిల్,6. మురాల జస్వంత్ రామకోటేశ్వర్ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి టౌన్ సెకండ్ గా నిలిచారు. ఫస్ట్ ఇయర్ గ్రూపు నందు 470 మార్కులకు గాను 460 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 24. ఫస్ట్ ఇయర్ గ్రూపు నందు మల్లవోలు ప్రజ్ఞ 500 మార్కులకు గాను 489 మార్కులతో స్టేట్ లెవెల్ రాంక్ సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు సహకరించిన తల్లిదండ్రులకు కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ శివప్రసాద్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం, శ్రీ వివేకానందా డిగ్రీ కళాశాల.

